# 2

# క్రైస్తవులు దేవుని గురించి ఏమని నమ్ముచున్నారు

దేవుడున్నాడనునది ఈ సమస్త విశ్వములో ఎక్కువ ప్రముఖమైనది. *క్రైస్తవులు దేవునియందు విశ్వాసముంచుచున్నారు సుమా!* ఎవరైనా సరే దేవుని నమ్మకుండా బైబిలును నమ్మలేరు వాస్తవంగా చెప్పాలంటే ఆయన ఆ గ్రంథములోని ప్రధానమైన పాత్రగా నిలిచివున్నాడు. బైబిలు ఆయనతోనే ప్రారంభమవుతుంది: "ఆదియందు దేవుడు … సృష్టించాడు." ఆ తర్వాత ఆయన చరిత్రను చెప్పుతుంది. ఇంకా వివరంగా చెప్పాలంటే, మానవ జాతితో దేవుడు సంబంధం కలిగివున్నాడని. బైబిలును గనుక నమ్మడం అంటే, దేవుని నమ్మడమని అర్థం.

దేవుడు ఎవరు? ఆయన ఎలా ఉంటాడు? నలభై సంవత్సరాల క్రితము ఒక వేదాంత పండితుడు "దేవుని మరణము" అంటూ ప్రకటించాడు. దీని గురించి ఒక ప్రత్యేకమైన ముసాయిదా *TIME* అనే మెగ్‌సైన్[1] కవరుమీద మూడు మాటల్లో వివరించింది: "దేవుడు నిజంగా మరణించాడా?" ఈ వ్యాసంలో దేవుని గురించి ఎంతో మంది అభిప్రాయాలు చేర్చబడ్డాయి:

> ఎవరైనా దేవుని గురించి ఒక నమూన తయారు చేయాలంటే ఆకాశ వాయువులు తయారు చేయడం మొదలు పెట్టి ఒక గౌరవ ప్రదమైన ప్రెసిడెంట్‌ను తయారు చేసినట్టుంది. అంటే, ఎక్కడో దూరంగా వున్న వ్యోమాగాన్ని అన్నట్లు ఉంది. వాషింగ్ టన్‌లో ఉన్న ఒక యువ శాస్త్రవేత్త "దేవుడు అనగా హైడ్రోజన్, కార్బన్" అని వ్యవహరించాడు. టల్ ఆవిల్‌లోని వీధుల్లో నడిచే ఒక వ్యక్తి ఈ విధంగా అంటున్నాడు. "ఈ మురికి నుండి దేవుడు ఒక రోజున నన్ను బయటికి లాగుతాడు ఆయన ఎంతో కరుణామయుడు; బంగారు సింహాసనం మీద తెల్లని దుస్తులు ధరించిన వ్యక్తి వలె ఆయన ఉన్నాడు." సినిమా రచయిత ఎడ్వేర్డ్అన్‌హాల్ట్ (బకెట్) ఇలా అంటున్నాడు, "దేవుడనేవాడు ఒక శక్తివలె మర్మంగా కనబడతాడు అప్పటికి వారు ఉరుము అంటే ఏమిటో కూడా తెలిదు." ఒక గ్రీకు జానిటర్ అనే అతను "దేవుడనే వాడు ఒక అగ్ని జ్వాల వంటివాడు నిన్ను అంధునిగా చేయగలడు మరియు దేవుడనే వానిగా నేను అర్థం చేసుకోనలేను" అంటూ రోమా సమినరి విద్యార్థి అంటున్నాడు. బోస్టన్ శాస్త్రజ్ఞులు, "ఈ విశ్వ మంతటిలో కలిసిపోయిన ఒక రూపం" అంటున్నాడు. నాటక రచయిత ఆల్ఫ్రెడ్ ఎగతాళిగా మాట్లాడుతూ, "అది ఒక స్వరం, దాని గురించి మాట్లాడటం అంతకంటే ఎక్కువ లేదు. ఇక దాన్ని దేవునిగా భావించుకోవాలి" అని అంటున్నాడు.

గొప్ప తత్వవేత్తలు మరియు వేదాంతులు దేవుని గురించిన నమ్మకాలు ప్రజల్లో ఎలా ఉన్నాయో ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

*మోనొథీయిసమ్* – ఒకే ఒక దేవుడే ఉన్నాడని చెప్పుతారు. క్రైస్తవులు, యూదులు మరియు మహమ్మదీయులు వీరంతా మోనొథీస్తులు.

*హెనొథీయిసమ్* – దేవుడు ఒక్కడే అని నమ్ముతారు మరియు ఇతర దేవుళ్ళు దేవతలు కూడా ఉంటారని నమ్ముతారు.

*పొలితీయిసమ్* – అనేక దేవుళ్ళయందు నమ్మకము.

*పెంతియిసమ్* – సమస్తము కూడా దేవుడే అని సమస్తములో దేవుడు ఒక భాగమని.

*డీయిసమ్* – దేవుడు లోకాన్ని చేశాడని తర్వాత లోకం నుంచి వెళ్లిపోయాడని.[2]

*డూయలిసమ్* – విశ్వసంలో మంచి, చెడులు ఎదురెదురుగా సమానమైన శక్తులుగా నిలబడ్డాయని భావిస్తారు.

*ఎతియిసమ్* – దేవుని ఉనికి లేదని; చివరకు దేవుడే లేదని నమ్ముట.

*ఎగ్నాస్టిసియమ్* – దేవుడు ఉన్నాడో లేదో అసలు ఎవరికి కనుక్కోవటం సాధ్యం కాదు.

*మెటరిలిసమ్* – విశ్వంలో కనపడేది మాత్రమే దేవుడని.

మరి దేవుని గురించిన సత్యం ఏమిటి? బైబిలు ఏమని భోదిస్తుంది? ఇక్కడ క్రైస్తవులకు ఈ రోజున ప్రాముఖ్యమైనది అంటూ ఆ దేవుని గురించిన లక్షణాలను వివరించుకుందాము.

## దేవుడు అనగా

దేవుడు ఉనికి కలిగివున్నాడు. దేవుడు ఉన్నాడనేది అతి ప్రముఖమైన సత్యముగా నిలిచివున్నది. ప్రతిదానియందు విశ్వాసముంచుటకు అది మూలమై ఉన్నది. దేవుడు ఉన్నాడు అన్న సంగతిని బైబిలు రుజువు చేయడం లేదు.[3] బైబిలు వాక్యం దేవునితో ప్రారంభమగుచున్నది గనుక అది దేవుని ఉనికి (ఆదికాండము 1:1). దేవుని యొక్క మహిమ గురించి ఆయన ఉనికి గురించి బైబిలు తప్పని సరిగా వివరిస్తుంది. ఆకాశములు దేవుని మహిమను కనబరచుచున్నాయని కీర్తనాకారుడు వ్రాస్తున్నాడు (కీర్తనలు 19:1). పౌలు కూడా ఇలా అంటున్నాడు, "ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన ఋతువులను దయచేయుచు, ఆహారము ననుగ్రహించుచు ... తన్ను గూర్చి సాక్ష్యము లేకుండ చేయలేదని బిగ్గరగా చెప్పిరి" (అపొస్తలుల కార్యములు 14:17). ఈ సృష్టి ద్వారా దేవుడు ఉన్నాడని ఋజువు అవుతుంది అని పౌలు వ్రాస్తున్నాడు. అందువల్ల ఎవరైతే నమ్మరో వారు "నిరుత్తరులై యున్నారు" (రోమీయులకు 1:18–25). ఇంకా ఒక సత్యం ఏమిటంటే "దేవుడు లేడనే" వారు బుద్ధిహీనుడని తెల్పుచున్నది (కీర్తనలు 14:1).

దేవుడు ఉన్నాడు అని గనుక నమ్మితే ఆయనను మనము సంతృప్తి పరచడానికి జీవించాలి అని తెలియచున్నది. ఇక్కడ ఒక సమస్య ఏమిటనగా, కొందరు దేవుడు లేడన్నట్టుగా వారి ప్రవర్తన తెల్పుచున్నది. వారు సిద్ధాంతపరంగా దేవుడు లేడని చెప్పడం లేదు గాని వారి ప్రవర్తన ద్వారా మాత్రమే దాన్ని చూపిస్తున్నారు. అలాంటి ప్రజల విశ్వాస నమ్మకాలు పూర్తిగా పనికిమాలినవి (యాకోబు 2:20; తీతు 1:16 చూడుము).

## దేవుడు ఆత్మయైయున్నాడు

యేసు ఈ విధంగా చెప్పుతున్నాడు, "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెననెను" (యోహాను 4:24). అనగా అతని ఉద్దేశమేమిటి అంటే, దేవుడంటే రక్త మాంసములు కాదు. ఎందువలననగా ఆయన ఒక ఆత్మయై యున్నాడు, ఆయనను ఈ భౌతిక పరమైన నేత్రాలతో చూడలేము (యోహాను 1:18; 6:46; 1 తిమోతి 1:17).[4] దేవుని యొక్క రంగు ఏమిటి? ఆయన ఎంత ఎత్తు ఉంటాడు? ఆయన పొడుగాటి తల వెంద్రుకులతో గడ్డంతో ఒక ముసలి వానిగా వుంటున్నాడా? ఆయన ఏ

భాష మాట్లాడతాడు ఇలాంటి ప్రశ్నలకు ఎలాంటి జవాబు లభించదు. మనుష్యుల వలె దేవుని కూడా చిత్రీకరించడం అసాధ్యము. దేవుడు భౌతికం కాదు ఆయన ఆత్మయై యున్నాడు.

## దేవుడు సర్వాంతర్యామి

ఆయన అంతట ఉంటాడు. దేవుడు సర్వాంతర్యామి అని లేఖనాలు బోధిస్తున్నాయి. కీర్తనకారుడు ఇలా అంటున్నాడు "నీ ఆత్మయొద్దనుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును?" (కీర్తనలు 139:7–10). పౌలు కూడా ఇలా అంటున్నాడు "ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము" (అపొస్తలుల కార్యములు 17:27, 28; యిర్మీయా 23:23, 24 చూడుము).

కొన్ని సార్లు దేవుని నుంచి తప్పించుకుంటామని ప్రజలు భావిస్తారు వారేమనుకుంటారంటే "నేను వేరే పట్నంలో వున్నాను నా చుట్టూ నా స్నేహితులు లేరు మరియు మా చర్చి మెంబర్స్ కూడా లేరు కాబట్టి నేను వారికి తెలియకుండ నేనెమయిన చేయగలను" ఇలాంటి వాదనలోవున్న తప్పేంటి, ఒక వేళ ఎవరూ చుట్టూ లేక పోయిన దేవుడు మాత్రం వున్నాడు. ఆయనవద్ద నుండి మనం ఎక్కడికీ వెళ్ళలేం సుమా!

## దేవుడు సర్వశక్తిమంతుడు

యేసు ఇలా చెప్పాడు, "అదేమనగా దేవునికి సమస్తము సాధ్యము" (మత్తయి 19:26; లూకా 1:37; ఎఫెసీయులకు 3:20; యిర్మీయా 32:17; మత్తయి 3:9 చూడుము). దేవుడు అంతటా వున్నాడు కాబట్టి "ఆయన ఏమైనా చేయగలడు,[5] దేవుడు సర్వశక్తిమంతుడు" (2 కొరింథీయులకు 6:18; ప్రకటన 1:8), అనగా దాని అర్థము దేవుడు సర్వశక్తిమంతుడు సర్వాధిపతి.

దేవుని ఆదేశాలను నిర్లక్ష్యం చేయునట్లు మనము శోధింపబడినప్పుడు ఆయన ఆజ్ఞలనుండి తప్పిపోవుటకు లేక ఆయనకు విధేయత చూపవలసిన అవసరత లేదు. అనే ఆలోచనలతో ఆయన సర్వశక్తిమంతుడని మనము తెలుకొనవలెను ఆయన ఈ విశ్వాన్నంతటిని సృష్టించినవాడు కాబట్టి ఆయన అధికారాన్ని దిక్కరిస్తే వారిని తప్పక శిక్షించగలడు.

## దేవుడు సర్వజ్ఞానియైయున్నాడు

"దేవుడు పరిపూర్ణ జ్ఞానము కలవాడు" (యోబు 37:16), "ఆయనకు అన్ని విషయాలు తెలియును" (1 యోహాను 3:20). హెబ్రీయులకు 4:13 ఈ విధంగా చెప్పుచున్నది, "మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది." (యెషయా 46:9, 10; మత్తయి 6:8; 10:30; కీర్తనలు 139 చూడుము.) ఈ లోకంలో జీవించినప్పుడు యేసు దేవుని జ్ఞానాన్ని వివరించాడు, మానవునిలో ఏమున్నదో గ్రహించాడు (యోహాను 2:25) యేసు తరచుగా అద్భుతమైన జ్ఞానాన్ని ప్రదర్శించాడు.

ఇతరులకు తెలియకుండా, కనపడకుండా మనం ఏమైనా చేయవచ్చు కానీ దేవునికి కనపడకుండా మనం ఏమీ చేయలేం. మనం ఏమీ చేస్తున్నామో అతనికి బాగుగా తెలియును,

దానిని బట్టి మనలను శిక్షిస్తాడు, తీర్పులోనికి తీసుకొస్తాడు. “చాటున ఉన్న వాటన్నింటిని” కూడా తీర్పులోనికి తెస్తాడు (ప్రసంగి 12:14)!

## దేవుడు మంచివాడు

దేవుడు మంచివాడని చెప్పడానికి బైబిలులో అనేక వచనాలున్నాయి. బైబిల్ యిలా అంటుంది,

> దేవుడు ప్రేమాస్వరూపి (1 యోహాను 4:8).
>
> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారుని అనుగ్రహించెను (యోహాను 3:16).
>
> మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది (1 యోహాను 4:10).
>
> శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును (యాకోబు 1:17).

పౌలు ఎంతో ఆశ్చర్యంతో చెప్పాడు, “నీమీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల నీవును నరికివేయబడుదువు” (రోమీయులకు 11:22; KJV). యేసు యిలా ప్రకటించాడు, “అందుకు యేసు నేను సత్పురుషుడనని యేల చెప్పుచున్నావు దేవుడొక్కడే తప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు” (లూకా 18:19). దేవుని యొక్క మంచితనం ఇక్కడ చెప్పబడియున్నది. “యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములుగల దేవుడైన యెహోవా” (నిర్గమకాండము 34:6; కీర్తనలు 100:5; 106:1; 107:1; 34:8 చూడుము).

దేవుని యొక్క మంచి తనానికి మనం ఎలా స్పందించాలి? ఆయన ఆత్మ గనుక మనము ఒక భౌతికమైన వ్యక్తిగా భావించకూడదు. ఆయన సర్వశక్తిమంతుడు గనుక ఆయన శిక్షకు భయపడుతూ ఎంతో విధేయతతో జీవించాలి. ఆయన సర్వజ్ఞాని గనుక ఆయనకు తెలియకుండా మనం ఏమీ చేయలేమని తప్పక గ్రహించాలి. ఆయన మంచివాడు గనుక ఆయన ముందు మనము మోకరిల్లి ఆయనను స్తుతించాలి, ఆయనను పూజించాలి. ఆయనను ఎంతో ఆనందంతో అనుసరిస్తూ విధేయత చూపించాలి సుమా!

## దేవుడు పరిశుద్ధుడు

దేవుడు పరిశుద్ధుడు; “మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను” (లేవీయకాండము 19:2; 1 పేతురు 1:15, 16 చూడుము). “దేవుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడని” పిలువబడుచున్నాడు (కీర్తనలు 71:22; 78:41; 89:18; యెషయా 1:4). ప్రవక్త దేవుని ఆలయములో దేవ దర్శనము చూచి ఇలా చెప్పాడు, “సైన్యములకధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు” (యెషయా 6:3). కీర్తనాకారుడు కూడా ఇలా చెప్పాడు, “మన దేవుడైన యెహోవా పరిశుద్ధుడు” (కీర్తనలు 99:9).

దేవుడు మంచివాడు ఎంతో ప్రేమామయుడు అయినప్పటికి మనము అంటె ఆయనకు

ఇష్టమైనప్పటికి మన శరీర ఆశలన్ని అడిగిందల్లా ఇచ్చేవాడు కాదు మరియు మనం ఏది చేసిన చూచిచూడనట్టు ఉండేవాడు కాదు. దేవుడు ప్రేమామయుడై ఉన్నప్పటికి ఆయన వద్ద చెడు నడవడి చెల్లుబాటు కాదు సుమా ఆయన పరిశుద్దుడని జ్ఞాపకం ఉంచుకుందాం!

## దేవుడు న్యాయవంతుడు

మోషే దేవునితో ఇలా చెప్పాడు, "ఆయన చర్యలన్నియు న్యాయములు"[6] (ద్వితీయోపదేశకాండము 32:4). యెషయా ఇలా అంటున్నాడు, "నేను నీతిపరుడనగు దేవుడను, రక్షించువాడను నేనే నేను తప్ప మరి ఏ దేవుడను లేడు" (యెషయా 45:21).

> దేవుడు నీతిమంతుడైనందున, నరులు దేనికి పాత్రులో దానికి తగినట్టు ఆయన వారికి చేయవలసియున్నది కావున, దేవుడు పాపమును శిక్షించాలి, అది మంచి బహుమానమును పొందుటకు యోగ్యమైనది కాదు, తప్పు శిక్షింపబడవలెను.[7]

దేవుడు న్యాయవంతుడు కాబట్టి కొన్ని సార్లు చెడు సంభవించి నప్పటికి విజయము తప్పక దొరుకుతుంది. చెడు శిక్షించబడటానికి మంచికి పారితోషకం లభించడానికి దేవుడు చూస్తాడు.

## దేవుడు నిత్యము గమనించేవాడు మరియు రౌద్రముగలవాడు

దేవుడు మంచివాడు, ప్రేమామయుడు అంటూ బైబిల్ చెబుతూ ఆయన చాలా పట్టింపుగలవాడని తెల్పుచున్నది. ఆయన కోపిష్టు రోషముగల దేవుడైయున్నాడు (రోమీయులకు 11:22). దేవుడు తనను గురించి తానిలా వివరించుకున్నాడు "ఏలయనగా, నీ దేవుడైన యెహోవానగు నేను రోషముగల దేవుడను" (నిర్గమకాండము 20:5). అందుకే కొత్త నిబంధన యీలా చెబుతుంది "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీయులకు 10:31).

"ఇంత మంచి ప్రేమగల దేవుడు ప్రజలను నిత్యనరకానికి ఎందుకు పంపిస్తున్నాడు?" అని మనం భావిస్తు పోతుంటాం. మనకై మనం పాపులమైనప్పటికి మన శత్రువులను అలా చూడమే.

దేవుని యొక్క స్వభావాన్ని గురించి మనం ఆలోచించడం మరచి పోకూడదు. దేవుడు మంచివాడు ప్రేమమయుడు మాత్రమే కాదు ఆయన పరిశుద్ధుడు నీతిగలవాడు కూడా, ఆయన పరిశుద్ధుడు కాబట్టి దుష్టత్వాన్ని సహించడు. ఆయన విశ్వాన్ని పరిపాలించే నీతి గల రాజు కాబట్టి దుష్టత్వాన్ని శిక్షిస్తాడు. అందువల్ల ఆయన కోపాగ్నిగల దేవుడు, ఆయన దుష్టత్వాన్ని దుష్టులను నాశనం చేయాలి.

*మానవ ఉనికిలో దేవుని కోపాగ్ని గూర్చిన పోలికలు లేదు.* మనం మన పిల్లలను క్రమ శిక్షణ చేసినట్లు దేవుని కోపాన్ని పోల్చుకోగలమా? దేవుడు తన పిల్లలను క్రమ శిక్షణ లో వుంచువాడు (హెబ్రీయులకు 12:3–11), కానీ ఆయన క్రమశిక్షణ ఆయన కోపాగ్ని మనలాంటిది కాదు. ఎప్పుడైతే ప్రజలు తిరుగు బాటుచేసి పశ్చాత్తాప పడడానికి నిరాకరిస్తారో దేవుని కోపాగ్ని దిగివస్తుంది, నరహంతకులవంటి మహాభయంకర నేరాలు చేసేవారి కోసం సంసిద్ద పడియున్న శిక్షలాంటి దానితో దేవుని కోపాగ్నిని పోల్చవచ్చా. మానవ శిక్షా విధానంలో ఒక నరహంతకులకు మరణ శిక్ష విధించడం జరుగుతుంది, అతడు సమాజానికి

వ్యతిరేకంగా పాపం చేశాడు అలాంటప్పుడు వాణ్ణి కటకటాల్లో బంధించి యావజ్జీవా కారాగార శిక్ష విధించవచ్చు. కాలుకు కాలు చేయికి చేయి అన్నట్టుగా మానవ శిక్షావిధి యుంటుంది.

## దేవుడు స్థిరమైనవాడు

దేవుడొక్కడే (ద్వితీయోపదేశకాండము 6:4). ఆయన నిత్యత్వం గలవాడు (కీర్తనలు 41:13; 90:2); ఆయనలో "ఏ చంచలత్వమైనను గమనా గమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). యేసు క్రీస్తు వలె, ఆయన "నిన్న, నేడు ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును" (హెబ్రీయులకు 13:8). మరియు ఆయన "అల్ఫాయు ఓమెగయు నేనే," ఆదియు ఆయనే అంతము ఆయనే (ప్రకటన 1:8).[8] ఆయన మారేవాడు కాదు (మలాకీ 3:6; కీర్తనలు 102:25–27 చూడుము).

అందుచేత దేవుడు నిజంగా మన పాపముల నిమిత్తం శిక్షించడు అని అనుకునేవాడు దేవుడు గతంలో ఏమి చేశాడో, భవిషత్‌లో ఏమి చేస్తాను అని వాగ్దానం చేశాడో అన్ని విషయాలు చదవాలి. ఇశ్రాయేలు పాపంలో కొనసాగడానికి దేవుడు అంగీకరించలేదు ఆయన కోపాగ్ని చిట్ట చివరకు రగిలింది, ఇశ్రాయేలీయులను సర్వనాశనం చేశాడు. దేవుడు ఎన్నటికి మారనివాడు కాబట్టి పాపాన్ని చూచిచూడనట్టు వుండడని మనం గ్రహించాలి. మనం పశ్చాత్తాప పడకుండా కొనసాగినామంటే దేవుని ఓర్పు సన్నగిల్లిపోతుంది మనం సర్వనాశన మవుతాము.

## ముగింపు

దేవుని గురించి నీవేమి నమ్ముచున్నావు? "దేవుడెలావుంటాడో నాకు తెలియదు" అని నీవు అనుకొంటున్నావేమో. అలా అను కోవడంలో నీ ఒక్కడివే కాదు ఏ మానవుడు కూడా దేవున్ని పూర్తిగా అర్థచేసుకోలేడు సుమా! నీవు ఆయనకు విధేయత చూపిస్తూ రక్షించ బడవలయునంటే ఆయనను గురించి అంతా తెల్సుకోనవసరంలేదు. దూరదర్శనలో చిత్రాలు గాలి గమనంలో శున్యంనుండి సిగ్నల్స్ ద్వారా ఎలా అందుచున్నాయో నాకు తెలియదు గాని అవి స్విచ్ నొక్కగానే కనిపిస్తాయి. మనలనానందింపజేస్తాయి అంటే. ఎక్స్‌రేను గురించిన ఎలాంటి సాంకేతిక జ్ఞానం నాకు లేదు కాని డాక్టర్ గారు ఎక్స్‌రే తీసుకోమని సలహాయిస్తే తప్పక తీసుకుంటాం కదా! "సరే ఒక నల్ల ఆవు పచ్చగడ్డిని తిని తెల్లటి పాలు ఎలా యిస్తుంది? అనేదానికి జవాబు తెలియదు గాని పాలు మాత్రం త్రాగుతాను. నల్లని పుచ్చకాయ విత్తనాలు భూమిలో పడి ఎఱ్ఱని రంగు లోనగల పుచ్చకాయన్ని కాస్తున్నాయి యిక మనం అదంతా ప్రశ్నించకుండ యిట్టే తినెస్తాం కదా! ఏదో మేలు పొందాలి అంటే ప్రజలు ఒక దాన్ని గురించి పూర్తిగా అవగాహన చేసుకొనవసరంలేదు.

దేవుని గురించి కూడా నీవు పూర్తిగా అవగాహన చేసుకోనవసరం లేదు సుమా! నీకు తెలియవలసిందల్లా దేవుడున్నాడన్నది. ఆయన నిన్ను ప్రేమించి, రక్షించవలెనని కోరుచున్నాడని. అంటే (2 పేతురు 3:9), నీ పాపాలను అసహ్యించుకునే దేవుడు ఒకనాడు దాని విషయమై లెక్క అడగవలెనని యున్నాడు. ఇంకో విషయమేమంటే, ఆయన నిన్ను నీపాపల శిక్షనుండి విముక్తుని చేయడానికి యేసుక్రీస్తు నీ పక్షంగా మరణించడానికి ఆయనను పంపించాడు. ఆ పాప క్షమాపణను నీవు ఖచ్చితంగా అంగీకరించడానికి ఏమి చేయాలో కూడ తెలియ జేశాడు,

యింకా కావాలి?

ఈ వాస్తవ సత్యాలన్ని నీవు తెలుసుకోవలసిన అవసరం లేదు. నీవు దేవుని నమ్మాలి ఆయనను గురించి బైబిలు ఏమీ చెబుతుందో నమ్మాలి (హెబ్రీయులకు 11:6); యింక, రక్షింపబడడానికి ఆయన ఆజ్ఞలను తూచ తప్పక పాటించి విధేయత చూపాలి.

---

సూచనలు

[1]"దేవుడు మరణించాడా?" *TIME* 87 (8 April 1966): 83. [2]దేవుడు ఈ విశ్వమంతటికి భిన్నంగా యున్నాడు అనేదాన్ని "మహోత్కృష్ఠమైన" అనే మాటద్వారా వర్ణించవచ్చు. దేవుడు ఈ భౌతిక ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలు కలిగియున్నాడు. దేవుడు మహోత్కృష్ఠమైన వాడు ఆయన తన సృష్ఠితో విభిన్నంగా వుండగలడు మరియు సహచారిగా వుండగలడంటు బైబిలు చెబుతోంది–కొంతమంది దేవుడు మహోత్కృష్ఠమైన వాడేకాదు, తన ప్రార్థనతో సహకరించేవాడు. [3]దేవునియొక్క ఉనికిని గురించిన వాస్తవం విశాలహృదయాలు యిట్టే గ్రహించేలా ఋజువులున్నాయి. [4]దేవుడు అదృశ్యాత్మ గనుక ఆయనను చూచామని చెప్పుకునే వారు, దేవుని పనియొక్క ప్రత్యక్షత ఫలితాన్ని చూచారుగాని నిజంగా దేవుని మాత్రం చూడలేదు (నిర్గమకాండము 24:11). [5]దేవుడు కొన్ని కొన్ని విషయాలను చేయలేదని బైబిలు చెబుతోంది. ఉదాహరణకు, "ఆయన దుష్టుని ద్వారా శోధింపబడడు" (యాకోబు 1:13), మరియు "దేవుడు అబద్ధమాడలేదు" (హెబ్రీయులకు 6:18). ఈ విషయాలద్వారా దేవుడు కూడ దేన్నయినా చేయగలడు అనే దానికి మనం అంగీకరించాలి (1) పలానిది చేయాలని దేవుడనుకుంటే తప్పక చేస్తాడు. అది మనం నమ్మాలి. (2) ఆయన స్వభావానికి అణుగుణంగా ఆయన ఏమైనను చేయగలడు. దేవుడు పరిశుద్ధుడు మరియు మంచివాడు ఆయన అబద్ధమాడని వాడు. అది ఆయన స్వభావానికి విరుద్ధమైనది కూడ. [6]"నీతిమంతడు" మరియు "న్యాయమంతుడు" ఈ రెండింటికి ఒక ఒక పదంలో హెబ్రీ పదం *tsaddiq* పాత నిబంధనలో అనువదింపబడింది అదే క్రొత్త నిబంధన గ్రీకు భాషలో *dikaios* అని అనువాదింపబడింది. కావున దేవుడు "నీతిమంతుడు" అని చెప్పితే ఆయన "న్యాయవంతుడు" కూడ. [7]Wayne Grudem, "Communicable Attributes of God," *Systematic Theology* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1994), 204. [8]"అల్ఫా" అనేది గ్రీకు భాషలో మొదటి అక్షరము మరియు ఓమెగా చివరి అక్షరము. అల్ఫా మరియు ఓమేగా అనగా "మొదటిది మరియు చివరిది" అని అర్థం లేదా "ప్రారంభము మరియు అంతము."